క్లుప్తంగా

ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం : మహిళ సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్‌డీఓ పీడీ శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్త్రీనిధి కార్యాలయంలో మండల వ్యాప్తంగా గ్రామాల్లోని మహిళ సంఘాల సభ్యులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. అలాగే మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని కూలీలకు ఉపాధి హామీ పనులను ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహించాలని ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్ కుమార్, ఏపీఓ శ్యామల, సీసీలు దేవ్ సింగ్ ఉపాధి హామీ సిబ్బంది, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

వేములపల్లి : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణమాదిగ నిర్వహించిన ఉద్యమాలతో మాదిగలు చైతన్యవంతులయ్యారన్నారు. జూలై 7న ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు, బకరం శ్రీనివాస్, సందాల మధు, కలకొండ హరీష్, పుట్టల సందీప్, వల్లపుదాసు నాగయ్య, ఇరుగు ఎల్లయ్య, పుట్టల మధు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని యాద్గార్‌పల్లిలో సీపీఎం నియోజకవర్గ శిక్షణ తరగతులను ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంకావాలని, గ్రామస్థాయిలో ఎర్రజెండా ప్రతినిధులు గెలిచే విధంగా కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, నాయకులు గౌతంరెడ్డి, పాండు, పాపిరెడ్డి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి

దేవరకొండ : ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వానం నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప్ సభకు ఆయన హాజరై మాట్లాడారు. గడిచిన 11ఏళ్లలో నరేంద్రమోదీ ప్రభుత్వం దేశంలో ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేతావత్ లాలునాయక్,కర్నాటి సురేష్, వస్కుల సుధాకర్, బెజవాడ శేఖర్, ఏటి కృష్ణ, సహదేవ్, బిక్కు, తదితరులున్నారు.

స్వచ్ఛంద సంస్థల సహకారం అభినందనీయం



పాఠశాలకు బోధనోపకరణాలు అందజేస్తున్న ఎస్ ఫౌండేషన్ ప్రతినిధులు

మిర్యాలగూడ అర్బన్ : ప్రభుత్వ పాఠశాలల్లో బోధనోపకరణాలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని ఎంఈఓ బాలాజీ నాయక్ అన్నారు. దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10వేల విలువ కలిగిన డిక్షనరీస్, లైబ్రరీ పుస్తకాలు, చిత్ర లేఖన మెటీరియల్స్ బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఫౌండేషన్ స్థాపించి దాని ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని, స్వచ్ఛంద సంస్థల సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, గురువారెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌నాయక్, ఎండి.పాష, కవిత, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్కులు బహిర్గతం చేయాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : రేషన్ డీలర్ల ఎంపిక పరీక్షల్లో ఎవరికి ఎన్ని మార్కులు వచ్చాయో బహిర్గతం చేయాలని కోరుతూ శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అభ్యర్థులకు అనేక అపోహాలు ఉన్నాయని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, బంటు వెంకటేశ్వర్లు, నరేష్‌యాదవ్, శేఖర్ తదితరులున్నారు.

ఘనంగా యోగా దినోత్సవం



మిర్యాలగూడ టౌన్ : కోర్టు ఆవరణలో ఆసనాలు వేస్తున్న న్యాయమూర్తులు, లాయర్లు



నాగార్జునసాగర్ : మున్సిపల్ కార్యాలయంలో..

మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, లాయర్లు, ఉద్యోగులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు.

\- సాక్షి, నెట్‌వర్క్



నాగార్జునసాగర్ : బుద్ధవనంలో..



దేవరకొండ : ఆసనాలు వేస్తున్న న్యాయమూర్తి, న్యాయవాదులు



నాగార్జునసాగర్ : ఎస్‌పీఎఫ్ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో ..



పెద్దవూర : జెడ్పీహెచ్ఎస్‌లో..



కొండమల్లేపల్లి : పీహెచ్‌సీలో..



కొండమల్లేపల్లి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..



మిర్యాలగూడ టౌన్ : గ్రంథాలయంలో యోగా గురువులను సన్మానిస్తున్న అధికారులు, ప్రజలు



మిర్యాలగూడ అర్బన్ : తుంగపాడు ఆదర్శపాఠశాలలో..



త్రిపురారం : ఆసనాలు వేస్తున్న గ్రామస్తులు

మిషన్ వాత్సల్యపై విద్యార్థినులకు అవగాహన

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ఎస్టీ బాలికల పాఠశాల విద్యార్థినులకు శనివారం గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి సూపర్‌వైజర్ వరలక్ష్మీ బాలిక సాధికారత, సమాజంలో బాలికల హక్కులు, అవకాశాలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయులు కవిత, అనిత, పద్మప్రియ, కవిత, అనురాధ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేములపల్లి : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లోని విద్యార్థులకు మిషన్ వాత్సల్య పథకంపై శనివారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పరిమి రజిని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె బాలికల హక్కులు, చట్టాలు, బాల్య వివాహాలపై, పోక్సో చట్టం, వ్యక్తిగత పరిశుభ్రత, న్యూట్రీషన్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుచరిత, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సభ్యులు రమణి, ప్రిన్సిపాల్ సుజాత, టీచర్ చంద్ర, సూపర్ వైజర్స్ నాగమణి, లక్ష్మీ, అశ్రిత, ఎన్‌జీవో కవిత, హెల్త్ సూపర్‌వైజర్ శాంతా, ఏఎస్ఎం శైలజ, అంగన్‌వాడీ టీచర్లు జయమ్మ, శోభారాణి, శశికళ, ఆశా రాధిక, విద్యార్థినులు పాల్గొన్నారు.

నిడమనూరు : మిషన్ వాత్సల్య కార్యక్రమంలో నిడమనూరు ఆదర్శ పాఠశాలలో బాలికలకు చట్టాలపై, బాల్య వివాహాలతో అనర్థాలు, పోక్సో చట్టం, వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సైదాబేగం బాలికల భద్రతలో భాగంగా 1098, 181, 100 ఫోన్ నంబర్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బి నిర్మలా, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు రాజేశ్వరీ, పద్మజా, అలివేలు, రజనీ, స్టెల్లా, భవాని పాల్గొన్నారు.



చందంపేట : విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

చందంపేట : బాలికలకు శారీరకంగా, మానసికంగా, సామిజిక వికాసాభివృద్ధి సాధించడం అంశాలపై శనివారం చందంపేట మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామంలోని ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనార్థాలు, ఆరోగ్యపరమైన సమస్యలను విద్యార్థినులకు తెలియజేశారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణమూర్తి, లలిత, స్వప్న, పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్‌ను హాలియాకు తరలించొద్దు



హిల్‌కాలనీలోని కెనరా బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న స్థానికులు

నాగార్జునసాగర్ : 40 ఏళ్లనుంచి ఉన్న కెనరాబ్యాంకును నాగార్జునసాగర్ నుంచి హాలియాకు తరలించవద్దని స్థానికులు శనివారం బ్యాంకు ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం బ్యాంకు అధికారులకు వినతిపత్రం అందజేశారు. బ్యాంకులో స్థానిక ఉద్యోగుల ఖాతాలతో పాటు వ్యాపారుల ఖాతాలు, గోల్డ్ లోను ఖాతాలు, సమీపంలోని తిరుమలగిరి(సాగర్) మండలానికి చెందిన పలు గ్రామాల రైతుల ఖాతాలు ఉన్నాయన్నారు. వారంతా ప్రతి దానికి 22కిలోమీటర్ల దూరం ఉన్న హాలియా రావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బ్యాంకు అధికారులు వినియోగదారుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని బ్యాంకు శాఖను ఇక్కడే ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ రమేశ్‌జీ, కృష్ణయ్య, వారయ్య, రాము, విక్రం, సత్యనారాయణ, పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల వాడకంతో అధిక దిగుబడి



సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పిస్తున్న ఏడీఏ రామారావు

చందంపేట : రైతులు భూసారంతో పాటు అధిక దిగుబడులు సాధించేందుకు సేంద్రియ ఎరువులను వాడాలని మిర్యాలగూడ ఏడీఏ పి.రామారావు అన్నారు. శనివారం నేరెడుగొమ్ము మండల కేంద్రంలోని రైతు వేదికలో సేంద్రియ ఎరువుల ప్రాధాన్యత తెలియజేస్తూ మద్రాస్ ఫర్టిలైజర్ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించి అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతుందని, రైతులు రసాయ ఎరువుల వాడకానికి దూరంగా ఉండాలని సూచించారు. పశువుల పేడ, చెరువులలో లభించే మట్టి తదితరాలతో సేంద్రియ ఎరువుల తయారీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో హేమత, ఏఓ యాదగిరి, ఏఈవోలు వెంకటేష్, రాజు, మాజి జెడ్పీటీసీ బాలునాయక్, మాజీ ఎంపీటీసీలు గడ్డం వెంకటయ్య, గిరి యాదగిరి, రైతులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

మిర్యాలగూడ టౌన్ : సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ముందుండి సేవలను అందించడం అభినందనీయం అని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో గల మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయం వద్ద లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సహకారంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు గుడిపాటి శ్రీనివాస్-అనిత దంపతులు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎనిగండ్ల లింగయ్య, బీఎం నాయుడు, ఏచూరి మురహరి, బాగ్యలక్ష్మి, క్యామ వెంకటేష్, క్యామ వెంకటేశ్వర్లు, కోల సైదులు ముదిరాజ్, సింగ్ రాంబాబు, కోల సైదులు, సామా శ్రీనివాస్, గుంటూరు జనార్ధన్‌లతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.



గ్రంథాలయంలో అభ్యర్థులకు అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

కర్రలే విద్యుత్ స్తంభాలు



పర్వేదుల సమీపంలో కర్రలనే విద్యుత్ స్తంభాలుగా ఏర్పాటు చేసిన రైతు



పర్వేదుల సబ్‌స్టేషన్ సమీపంలో ..

పెద్దవూర : మండలంలోని పర్వేదుల గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సమీపంలోనే విద్యుత్ తీగలు చేతులకు తాకే ఎత్తులో వేలాడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనన్న భయంతో రైతులు కర్రలనే విద్యుత్ స్తంభాలుగా ఏర్పాటు చేసుకున్నారు. వ్యవసాయ పొలాల నుంచి 33/11 కేవీ తీగలతో పాటు, వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లకు విద్యుత్ సరఫరా కోసం అధికారులు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో వేసిన కొద్దిరోజులకే విద్యుత్ తీగలు వేలాడుతూ చేతికి అందే ఎత్తులో దర్శనమిస్తున్నాయి. వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని అధికారులను వేడుకున్నా ఫలితం లేకపోవడంతో చేసేది లేక రైతులే కర్రలనే విద్యుత్ స్తంభాలుగా ఏర్పాటు చేసుకుని విద్యుత్ తీగలను పైకి లేపారు. కర్రలు కావడంతో నీటిలో నాని కర్రలు నానిపోయి యేడాదికే విరిగిపోయి మరలా తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్‌స్టేషన్ నుంచి చూసినా విద్యుత్ స్తంభాలుగా ఏర్పాటు చేసిన కర్రలు కనిపించటం గమనార్హం. వీటిని పర్వేదుల నుంచి జయరాంతండా వెళ్లే రహదారికి పక్కనే ఏర్పాటు చేశారు. వేలాడుతున్న తీగలను సరిచేసి ప్రమాదాలను అరికట్టాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ

హాలియా : మండలంలోని పేరూర్, మారేపల్లి, పులిమామిడి గ్రామాల్లో సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ సుజాత భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని వారిని గుర్తించి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, పేరూర్ ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కుందూరు రాజేందర్‌రెడ్డి, నకిరేకంటి సైదులు మాదిగ, పోషం శ్రీనివాస్, రామలింగయ్య, పాష, చవాకుల రాజు, అస్గర్, శోభన్‌బాబు, కొండయ్య తదితరులు ఉన్నారు.



హాలియా : పేరూర్‌లో భూమిపూజ చేస్తున్న ఎంపీడీఓ సుజాత, కాంగ్రెస్ నాయకులు

ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు

నిడమనూరు : అర్హులైన ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. ఎంపీడీఓ గుర్రం వెంకటేశంతో కలిసి ఆయన మండలంలోని బంకాపురం, ఊట్కూరు, వెంగన్నగూడెం గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ధ్రువీకరణ పత్రాలు అందించి, లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు విడతల వారీగా లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండా శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివమారయ్య, వున్నం సత్యనారాయణ, నర్సింగ్ విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీను, లింగయ్య పలువరు కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి



అధ్యక్ష, కార్యదర్శులకు జ్ఞాపికలను అందజేస్తున్న శ్రీనివాస్

నాగార్జునసాగర్ : ఆర్యవైశ్యులు ఐక్యతతో ఉండి రాజకీయాల్లో ఎదగాలని నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ అన్నారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంగా మొదటిసారిగా శనివారం స్థానిక విజయ విహార్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఎల్ శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఆర్యవైశ్యులకు అన్ని పార్టీలు సముచిత స్థానం కల్పించాలని రాజకీయ పార్టీలను కోరారు.ప్రస్తుతం నెలకొని ఉన్న రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకోని ఆర్యవైశ్యులు అన్నిరంగాలలో ఎదగాలని సూచించారు. పెద్దవూర మండల అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులకు మెమోంటోలను అందజేసి శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సాంబశివరావు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

పెద్దవూర : ఆశావర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆశా వర్కర్స్ యూనియన్ మండల సర్వ సభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆ యూనియన్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా ఎల్.వెంకటమ్మ, ప్రధాన కార్యదర్శిగా ఎం.సత్తమ్మ, కోశాధికారిగా వి.జయమ్మ, ఉపాధ్యక్షురాలిగా ఎస్ మంగమ్మ, బి.జయమ్మ, సహాయ కార్యదర్శులుగా వి.నాగమణి, ఆర్.సునీత, కమిటీ సభ్యులుగా తగరం ఎల్లమ్మ, జి.ప్రేమలత, కవిత, వంగూరి సైదమ్మ, జి.సునీతలు ఎన్నికయ్యారు. అనంతరం మండల వైద్యాధికారి నగేష్‌కు సమ్మె నోటీసు అందజేశారు.



సమ్మె నోటీసు అందజేస్తున్న ఆశా వర్కర్లు

తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌కు నివాళి



మిర్యాలగూడ టౌన్ : జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



హాలియా : జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని మిర్యాలగూడ పట్టణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం రోడ్డులోని కార్పెంటర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే బీఆర్ఎస్ కార్యాలయంలో పలు సంఘాల ఆధ్వర్యంలో జయశంకర్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, రుణాల్‌రెడ్డి, గోవర్ధనాచారి, గంధం రామకృష్ణ, కార్పెంటర్స్, విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు మల్లిఖార్జునచారి, రామాచారి, బంధనకంటి హనుమానచారి, లక్ష్మణాచారి, గాచారి, రామాచారి, ఖాసీం, మధనచారి, శ్రీనివాస్‌చారి, వెంకటాచారి, దేవులపల్లి అశోక్‌చారి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అన్నభిమోజు నాగార్జునచారి, సాధినేని శ్రీనివాస్‌రావు, దుర్గాప్రసాద్, ఇలియాస్, మాజీద్, శ్రీనివాస్ యాదవ్, షోయబ్, శ్రవణ్‌రెడ్డి, పందిరి వేణు, బిక్షం, సైదులు పలు సంఘాల నాయకులు తదితరులున్నారు.

జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

హాలియా : పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి బీఆర్ఎస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వడ్డె సతీష్‌రెడ్డి, దోరేపల్లి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మాజీ కౌన్సిలర్ వర్ర వెంకట్‌రెడ్డి, నాయకులు రాంబాబు, వెంకటయ్య, సైదాచారి, ఆంజనేయులు, కాశయ్య, నాగరాజు, వెంకట్‌రెడ్డి ఉన్నారు.



త్రిపురారం : జెడ్పీహెచ్ఎస్‌లో..

త్రిపురారం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలని వినతి

దేవరకొండ : ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దేవరకొండ ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేరిపల్లి జయలక్ష్మి, వీరయ్య, భాషనాయక్, లక్ష్మణ్, భిక్షమయ్య, ఖాదర్ బాబ, లింగయ్య ఉన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : దామరచర్ల మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపడీని అరికట్టాలని కోరుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఎంఈఓ బాలాజీనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం తేవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై అధికారులు దృష్టి సారించి పేద ప్రజలు ఆర్థికంగా నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరంగి సురేష్, రంగానాయక్, మహేష్, సాయి, అశోక్, పాల్గొన్నారు.